GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 20-09-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# గణనాథుడి లడ్డూ 1.38 లక్షలకు కైవసం



## పెన్ కౌంటర్ సీఎండి ఆనంద్ కుమార్, అపర్ణ దంపతుల భక్తి చాటింపు



నవరాత్రుల సందర్భంగా భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న, గణనాథుడి లడ్డూను వేలం పాటలో లక్ష 38 వేలకు కైవసం చేసుకొని, పెన్ కౌంటర్ సీఎండీ ఆనంద్ కుమార్, అపర్ణ దంపతులు తమ భక్తిని చాటుకున్నారు. తుర్కయంజాల్‌లోని ఎస్వీ ఎన్‌క్లేవ్ (ఏ,బీ,సీ)లో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, నిర్వహించిన లడ్డూ వేలం పాటలో ఆనంద్ కుమార్, అపర్ణ దంపతులు పాల్గొని, అత్యధిక ధరకు లడ్డూను దక్కించుకున్నారు. నవరాత్రులు భక్తుల పూజలు అందుకున్న లడ్డూను దక్కించుకోవడం పట్ల, ఆనంద్ కుమార్ దంపతులు సంతోషం వ్యక్తం చేశారు. భక్తితో నిర్వహించిన పూజా కార్యక్రమాలకు గుర్తుగా, ఈ లడ్డూను కైవసం చేసుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.

**తుర్కయంజాల్, (క్రైమ్ మిర్రర్):**

### మీడియా రంగంలో ప్రత్యేక గుర్తింపు

పెన్ కౌంటర్ సీఎండీ ఆనంద్ కుమార్‌కు మీడియా రంగంలో సుదీర్ఘ అనుభవం ఉంది. గతంలో అనేక మీడియా సంస్థల్లో పనిచేసిన ఆయన, జర్నలిజం రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, అధికారుల దృష్టికి ప్రజల ఇబ్బందులను తీసుకెళ్లడం, ప్రభుత్వ వ్యవస్థలో చోటుచేసుకునే అవినీతి, అక్రమాలపై ప్రశ్నించడం వంటి అంశాలకు ఆయన ప్రాధాన్యం ఇస్తూ వస్తున్నారు. మీడియా రంగంలో పనిచేసిన అనుభవంతో సొంతంగా 'పెన్ కౌంటర్' పత్రికను ప్రారంభించి, ప్రజా సమస్యలపై అక్షర సమరం కొనసాగిస్తున్నారు. సామాన్య ప్రజల సమస్యలు, స్థానికంగా నెలకొన్న ఇబ్బందులు, అధికార యంత్రాంగంలో లోపాలు, అవినీతి ఆరోపణలు వంటి అంశాలను తన పత్రిక ద్వారా ప్రజల ముందుకు తీసుకువస్తున్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర కీలకమని భావించే ఆనంద్ కుమార్.. ప్రజలకు సంబంధించిన సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే తన బాధ్యతగా భావిస్తూ, ముందుకు సాగుతున్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే అంశాలపై సంబంధిత అధికారులను ప్రశ్నించడం, సమస్యల పరిష్కారానికి

మిగతా 2లో







# విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలి

**సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలి**

**పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 20 (క్రైమ్ మిర్రర్) :** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కైతలపూర్, గాయత్రినగర్, బేగంపేట్ లలో పలు ప్రాంతాలలో శంకర్ నాయక్, కైలా, ఇమ్ము బాండ్, సుంకన్న, రాధా బేగంపేట్, రాకేష్ బేగంపేట్, నితీష్ గౌడ్, కమిటీ సభ్యుల ఆహ్వానల మేరకు ఏర్పాటు చేసిన మండపాలను మాజీ కేంద్రమంత్రివర్యులు సర్వే సత్యనారాయణ, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం స్థానిక నాయకులతో కలిసి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం కాలనీల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు భక్తి భావాన్ని పెంపొందిస్తాయన్నారు. గణేష్ నవరాత్రి మహోత్సవాలు అంగ రంగ వైభవంగా జరుగుతున్నాయని, వినాయక మండపాల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటున్నదని, పూజలు, అన్నదాన కార్యక్రమాలతో మండపాలు కళకళలాడుతున్నాయని అన్నారు. ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం మరియు అభివృద్ధి



దిశగా మరింత విజయవంతంగా ముందుకు సాగాలని మహాగణపతిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, టోచర్, నర్సింగరావు, జైపాల్, విట్టల్ రెడ్డి, మొయినుద్దీన్, కనకయ్య ముదిరాజ్, చంద్రకళ, శ్రీనివాసరెడ్డి, ఆదిరెడ్డి, సుధీర్, గణేష్ మండపాల నిర్వాహకులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా గణేష్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 20 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని నెలకొల్పిన వినాయక మండపాలను కాంగ్రెస్ నాయకులు జిల్లా గణేష్ సందర్శించి, గణనాథుని పూజా కార్యక్రమంలో పాల్గొని తదనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ నేత మాట్లాడుతూ విఘ్న వినాయకుడి నవరాత్రుల్లో భాగంగా చివరి ఆదివారం కావడంతో అన్ని వినాయక మండపాల్లో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో నన్ను విశిష్ట అతిథిగా పిలవడం ఆ స్వామివారి ఆశీర్వాదం తీసుకొని కాలనీవాసుల ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొని విగ్నేశ్వరుని ఆశీస్సులు పొందారు.





# బాలానగర్ గణనాథుడి సేవలో హీరో మంచు మనోజ్

**వినాయకనగర్‌లో అభిమానుల కోలాహలం!**

**బాలానగర్, సెప్టెంబర్ 20 (క్రైమ్ మిర్రర్) :** వినాయక చవితి పండగను పురస్కరించుకుని టాలీవుడ్ స్టార్ హీరో మంచు మనోజ్ భక్తిశ్రద్ధలతో విగ్నేశ్వరుడిని దర్శించుకున్నారు. బాలానగర్ పరిధిలోని వినాయకనగర్‌లో వెలసిన గణనాథుడి వద్దకు చేరుకున్న ఆయన, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తన మొక్కులు చెల్లించుకున్నారు. యువ హీరో మనోజ్ రాకతో వినాయకనగర్‌లో పండుగ వాతావరణం నెలకొంది. తమ అభిమాన నటుడిని నేరుగా చూసేందుకు యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో అక్కడికి తరలివచ్చారు. పూజా కార్యక్రమాల అనంతరం ఉత్సవ నిర్వాహకులు, స్థానిక భక్తులతో కలిసి మనోజ్ కాసేపు సమయాన్ని గడిపారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు, అభిమానులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. మంచు మనోజ్ పర్యటన సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మనోజ్ మాట్లాడుతూ "తెలుగు ప్రజలందరూ ఈ వినాయక చవితి పండుగను భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నవీన్ ఫాన్స్ అధినేత జి. నవీన్‌కుమార్ కుటుంబ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు కె. రాజు గౌడ్, ఆర్. సతీష్, ఆశిష్, ఆకుల నరేందర్, వేణు గోపాల్, రాము ముదిరాజ్, రిషి యాదవ్, ప్రభారెడ్డి, వినాయకనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాశం శ్రీనివాస్, సతీష్, గిరి, పెద్ద సంఖ్యలో స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.



# గణనాథుడి లడ్డూ 1.38 లక్షలకు కైవసం

అవసరమైన చర్చకు వేదిక కల్పించడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. పెన్ కౌంటర్ ద్వారా ప్రజా సమస్యలపై అక్షర రూపంలో పోరాటం చేస్తూనే మరోవైపు సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ తన వంతు భాగస్వామ్యాన్ని కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగానే తుర్కయంజాల్‌లోని ఎస్‌వీ ఎన్‌క్లేవ్‌లో జరిగిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని, నవరాత్రుల పూజలు అందుకున్న లడ్డూను వేలం పాటలో కైవసం చేసుకున్నారు.

**భక్తి.. సామాజిక బాధ్యతకు సమన్వయం**

ఒకవైపు ప్రజా సమస్యలు, అవినీతి అంశాలపై అక్షర సమరం చేస్తూ.. మరోవైపు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం ద్వారా, ఆనంద్ కుమార్ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. గణపతి నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలంలో, ఆయన పాల్గొని ఒక లక్ష 38 లక్షలకు లడ్డూను, దక్కించుకోవడం స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. లడ్డూ వేలం పాటలో ఆనంద్ కుమార్, అపర్ణ దంపతులు పాల్గొని లడ్డూను కైవసం చేసుకోవడంతో ఉత్సవ నిర్వాహకులు, కాలనీ వాసులు వారిని అభినందించారు. భక్తి, సామాజిక స్పృహ, ప్రజా సమస్యలపై స్పందించే తత్వంతో ముందుకు సాగుతున్న, ఆనంద్ కుమార్‌కు ఈ కార్యక్రమం మరో ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎస్వీ ఎంక్లేవ్ అపార్ట్మెంట్ వాసులు చిన్నలు పెద్దలు అందరు పాల్గొన్నారు..

# కెపిహెచ్బి రైతు బజార్ లో పారిశుద్ధ్య లోపాల వల్ల ప్రమాదం

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 20 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ జేఎన్‌టీయూ సమీపంలోని రైతు బజార్‌లో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేకపోవడంతో ప్రమాదం చోటుచేసుకుంది. రైతు బజార్‌కు కూరగాయలు కొనుగోలు చేసేందుకు వచ్చిన ఓ మహిళ అక్కడ నేలపై పేరుకుపోయి పాడైన కూరగాయలపై కాలు పెట్టడంతో అదుపుతప్పి జారిపడి కిందపడిపోయినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో మహిళ వెన్నుపూసకు బలమైన గాయం అయినట్లు సమాచారం. ప్రమాదాన్ని గమనించిన అక్కడి వ్యాపారులు, ప్రజలు వెంటనే ఆమెను సమీపంలోని రాందేవ్ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించేలా చర్యలు తీసుకున్నారు. రైతు బజార్‌లో పాడైపోయిన కూరగాయలు, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ వాటిని సకాలంలో తొలగించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు కూరగాయల కోసం రైతు బజార్‌కు వస్తుంటారని, ఇలాంటి ప్రదేశాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, నేల శుభ్రత వ్యర్థాల తొలగింపు విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సిఎంసీ అధికారులు వెంటనే రైతు బజార్‌ను పరిశీలించి పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరచాలని, పాడైన కూరగాయలు, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.




# గిరిజన బిడ్డ కు అరుదైన జాతీయ స్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా :** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం ఓ మారుమూల బొక్కల తండా గ్రామానికి చెందిన వాంకుడోత్ రాంబాబు గత 20 ఏళ్లుగా అధ్యాపక సేవలను గుర్తించి తమిళనాడు రాష్ట్ర రిజిస్టర్ సంస్థ తమిళనాడు ఎక్సలెంట్ ఉపాధ్యాయ సంఘం మరియు శ్రీ శంకర శారద ఇన్స్టిట్యూట్ వారు నిర్వహించిన ప్రైవేట్ పాఠశాల సాధకుల ఉత్తమ అధ్యాపక అవార్డును పుద్దుచేరి (పాండిచేరి ) ఎమ్మెల్యే డాక్టర్. వి. విగ్నేశ్వరన్ చేతుల మీదుగా అందుకున్నారు.తమిళనాడు రాష్ట్రము లోని తిరువారుర్ జిల్లా, పేరాళం పట్టణం లోని శంకర మెట్రిక్ హైయెర్ సెకండరీ స్కూల్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో విశిష్ట అతిధులుగా డాక్టర్. మహేశ్వరీ నారాయణన్ మరియు గౌరవ అతిధులుగా వి. ఆర్. ఇళయరాజా, నాగపట్నం జిల్లా కార్యదర్శి ఎన్. ఆర్. అరుల్ కుమార్. మదర్ గ్లోరి వ్యవస్థాపకులు, ఎమ్. అంటోయిన్ కరీకులన్ సుబ్రహ్మణ్యం మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కుంకుమార్చన...

**వినాయక మండపాల్లో భక్తుల సందడి....**

**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి :** వినాయక చవితి సందర్భంగా బి హెచ్ ఇ ఎల్, టౌన్ షిప్ లోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలు భక్తులతో సందడిగా మారాయి. ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో భక్తులు గణనాథుడిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్నారు. నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. పోలీస్ లైన్ లో ఏర్పాటు చేసిన మండపంలో మహిళలు కుంకుమార్చన పూజ నిర్వహించారు. మహిళలు, పెద్దలు పూజల్లో పాల్గొంటున్నారు. పిల్లలకు మ్యూజికల్ చైర్స్, డ్యాన్స్, సింగింగ్ వంటి పాటలు నిర్వహిస్తున్నారు. నిత్యం పంతుళ్లు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించగా, మహిళలు ఆటపాటలతో అలరిస్తున్నారు. బిజెపి నేత కంజర్ల కృష్ణ మూర్తి చారి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.





# కన్నుల పండుగగా శ్రీనివాస కల్యాణ మహోత్సవం

**ముఖ్యఅతిథిగా మహిళా కమిషన్ సభ్యురాలు గోక శశికళ యాదవ్‌రెడ్డి**

**అనిరుద్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహణ**

**వేద మంత్రోచ్ఛారణల నడుమ శాస్త్రోక్తంగా కల్యాణం**

**భక్తులతో మమేకమైన మహిళా కమిషన్ సభ్యురాలు**



**అమీన్పూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 20:** అమీన్పూర్ డివిజన్ పరిధిలోని ఓడీఎఫ్ కాలనీలో శ్రీనివాస కల్యాణ మహోత్సవం శనివారం కన్నుల పండుగగా, భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. అమీన్పూర్ మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ యువ నాయకుడు గోక అనిరుద్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించారు. చందానగర్ వెంకటేశ్వర స్వామి దేవాలయ పురోహితులు సాయి పంతులు ఆధ్వర్యంలో శ్రీనివాస స్వామివారి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి కల్యాణ వేడుకలు వైభవంగా కొనసాగాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల గోవింద నామస్మరణతో మార్మోగింది. కల్యాణ మహోత్సవంలో గోక అనిరుద్‌రెడ్డి దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా కమిషన్ సభ్యురాలు గోక శశికళ యాదవ్‌రెడ్డి హాజరయ్యారు. ఆమె శ్రీనివాస స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీవాసులు, భక్తులతో మమేకమై వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. కాలనీలోని సమస్యలను అడిగి తెలుసుకుని ప్రజలతో మాట్లాడారు. భక్తులతో కలిసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం పాటలు పాడి అందరిని అలరించారు. శ్రీనివాస కల్యాణ మహోత్సవం సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అతిథులను ఘనంగా సన్మానించారు. ఉత్సవాల నిర్వహణలో వారు చేసిన సేవలను అభినందిస్తూ సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. కాలనీలో ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ద్వారా ప్రజల్లో ఐక్యత, సోదరభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ఫిరాయింపులకు మారుపేరు కాంగ్రెస్, బిఆర్ఎస్.

**రాజకీయ నైతిక విలువలకు నిలువెత్తు నిదర్శనం బిజెపి.**




**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** పెగడపెల్లి: ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ ఫిరాయింపుకు పాల్పడినందుకు బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు హైకోర్టులో వేసిన రిట్ పిటిషన్ పై దానం నాగేందర్ శాసనసభ సభ్యుడిగా అనర్హుడు అంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పును కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక దేశవ్యాప్తంగా బిజెపి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తుందని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని దొంగలు దొంగలు అంటే భుజాలు తడుముకున్నట్టు ఉందని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. 2004 నుండి 2023 వ సంవత్సరం వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కలిసి పొత్తు పెట్టుకుని ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి అధికారాన్ని పంచుకున్నాయన్న విషయం వాస్తవం కాదా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సెంటిమెంట్ ను కాలరాయడానికి కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు లోపాయికారి ఒప్పందంతో రాజీనామాలు చేసి ఉప ఎన్నికలకు పోతే 2004లో గెలిచిన బిఆర్ఎస్ సీట్లు ఉప ఎన్నికల్లో ఎందుకు గెలవలేకపోయాయని ప్రశ్నించారు. 2014లో తెలంగాణ ఆవిర్భావం తర్వాత రెండు పర్యాయాలు అసెంబ్లీకి జరిగిన సాధారణ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన శాసనసభ్యులు బిఆర్ఎస్ లో చేరారని 2023 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు తప్ప ఏ ఒక్క బీజేపీ ఎమ్మెల్యే పార్టీ మారలేదన్న విషయం పిసిసి అధ్యక్షుడు గుర్తెరగాలని అన్నారు. తెలంగాణలో 2023 లో జరిగిన సాధారణ ఎన్నికల కంటే ముందు జరిగిన హుజురాబాద్, మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి పక్షాన పోటీ చేసిన ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు వారి వారి పార్టీలకు ప్రాథమిక సభ్యత్వానికి మరియు శాసన సభ్యత్వానికి రాజీనామ చేశాకే బిజెపి పార్టీ నుండి పోటీ చేసే అవకాశం కల్పించింది తప్ప కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల లాగా ఏ మందలో కడితే మనకేంటి మన మందలో ఈనితే సరిపోతుంది అనే ధోరణిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఊహించుకున్నాయని తప్ప బిజెపి ఎప్పుడైనా రాజకీయ నైతిక విలువలకు కట్టుబడి ఉందని అందుకే మొదటిసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డాక జరిగిన బల పరీక్షలో ఒక్క ఓటు తేడాతో ప్రభుత్వం కూలిపోయే ప్రమాదం ఉందని తెలిసినా అప్పటి ప్రధానమంత్రి వాజూపేయి గారు ఎలాంటి అవినీతికి పాల్పడకుండా స్వచ్ఛందంగా ఒక్క ఓటు తేడాతో ఓడిపోయినందుకు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేసి ఎన్నికలకు పోయారన్న విషయం కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలి అన్నారు. పీ.వీ నరసింహారావు ప్రధాని కావడానికి ఎంపీలను కొనుగోలు చేయడానికి పార్లమెంట్ సాక్షిగా డబ్బుల సూటుకేసులు మార్చుకున్నట్టు వాజ్పేయి మార్చుకోలేదని రేవంత్ రెడ్డి లాగా ఓటుకు నోటు లాంటి కార్యకలాపాలకు ఏనాడు బిజెపి పాల్పడలేదని రాజకీయ నైతిక విలువలకు కట్టుబడి ఉందనడానికి బిజెపి పార్టీ నిలువెత్తు నిదర్శమని అన్నారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ ను శాసనసభ్యులుగా అనర్హుడు అంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పు వల్ల తనకు ఖైరతాబాద్ వినాయకుడికి వచ్చినంత పేరు వచ్చిందని విర్రవీగడం చేసిన తప్పుకు సిగ్గుపడకుండా పైగా వాపును చూసి బలుపు అనుకున్నట్లు ఉందని ఎద్దేవా చేశారు..

# అంగన్వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలెందుకు..?

- మెరిట్ ఆధారంగానే ఎంపిక చేయాలంటున్న పలిమెల మండల అభ్యర్థులు
- ఇంటర్వ్యూ మార్కులతో మెరిట్ మారుతుందా?
- అర్హతలకు ప్రాధాన్యమా? ఇంటర్వ్యూ మార్కులకా?
- గతంలో లేని ఇంటర్వ్యూ విధానం ఇప్పుడు ఎందుకు..?
- అధికారుల వివరణ కోసం ఎదురుచూస్తున్న ఆశావహులు

**క్రైమ్ మిర్రర్, పలిమెల ప్రతినిధి:** అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా ఇంటర్వ్యూలు నిర్వహిస్తుండటంతో పలిమెల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అభ్యర్థుల్లో అసంతృప్తి వ్యక్తమవుతున్నట్లు సమాచారం. అంగన్వాడీ పోస్టులను ఆశిస్తూ విద్యార్హతలు, మెరిట్ ఆధారంగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఇప్పుడు ఇంటర్వ్యూకు హాజరుకావాల్సి రావడంపై పలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే ఆర్థిక, రవాణా పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న అభ్యర్థులు ఇంటర్వ్యూల కోసం మరోసారి ప్రయాణాలు చేయాల్సి రావడం తమకు అదనపు భారంగా మారుతోందని వాపోతున్నారు.




### మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తే సరిపోదా..?

విద్యార్హతలు, మార్కులు, అర్హతలు తదితర అంశాల ఆధారంగా అభ్యర్థుల మెరిట్ నిర్ణయించిన తర్వాత మళ్లీ ఇంటర్వ్యూ నిర్వహించాల్సిన అవసరం ఏమిటని పలువురు అభ్యర్థులు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా అంగన్వాడీ పోస్టుల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మహిళా అభ్యర్థులు తమ విద్యార్హతల ఆధారంగా న్యాయమైన అవకాశం లభిస్తుందని ఆశించామని, ఇప్పుడు ఇంటర్వ్యూ మార్కులు కూడా ఎంపికలో ప్రభావం చూపే పరిస్థితి రావడంతో ఆందోళన చెందుతున్నామని చెబుతున్నారు. ఇంటర్వ్యూ విధానం ద్వారా మెరిట్‌లో మార్పులు జరిగే అవకాశం ఉంటే, దాని ప్రమాణాలు, మార్కుల కేటాయింపు, ఎంపిక విధానాన్ని ముందుగానే పూర్తిగా వెల్లడించాలని కోరుతున్నారు.

### గత ప్రభుత్వ హయాంలో లేని విధానం ఇప్పుడు ఎందుకు..?

అంగన్వాడీ పోస్టుల భర్తీ విషయంలో గతంలో అనుసరించిన విధానంతో పోలిస్తే ప్రస్తుతం ఇంటర్వ్యూలను నిర్వహించడం ఎందుకనే అంశంపై పలిమెల మండల అభ్యర్థుల్లో చర్చ జరుగుతోంది. గతంలో మెరిట్, అర్హతలకు ప్రాధాన్యం ఇచ్చినట్లు అభ్యర్థులు గుర్తుచేస్తూ, ప్రస్తుతం కొత్తగా ఇంటర్వ్యూ విధానం తీసుకురావాల్సిన అవసరం ఏమిటో అధికారులు స్పష్టం చేయాలని కోరుతున్నారు. నియామక ప్రక్రియలో మార్పులు చేస్తే వాటి ఉద్దేశం, నిబంధనలు, ఎంపికలో ప్రతి అంశానికి ఉన్న ప్రాధాన్యాన్ని అభ్యర్థులకు స్పష్టంగా తెలియజేయాలని వారు కోరుతున్నారు.

### రాజకీయ నాయకులకు లేని అర్హతలు.. అంగన్వాడీ పోస్టులకు ఎందుకు..?

గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ పోస్టుల కోసం పోటీ పడుతున్న మహిళా అభ్యర్థులు మరో కీలక ప్రశ్నను లేవనెత్తుతున్నారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యే వారికి ప్రజల తీర్పే ప్రధాన ప్రమాణంగా ఉన్నప్పుడు, గ్రామస్థాయిలో అంగన్వాడీ కార్యకర్తలుగా సేవలందించేందుకు దరఖాస్తు చేసుకున్న మహిళలకు విద్యార్హతలతో పాటు ఇంటర్వ్యూ వంటి అదనపు ప్రమాణాలు ఎందుకు అవసరమనే చర్చ సాగుతోంది. అయితే ప్రస్తుతం అమలులో ఉన్న నియామక మార్గదర్శకాల్లో ఇంటర్వ్యూకు కేటాయించిన మార్కులపై అధికారులు స్పష్టమైన వివరణ ఇవ్వాలని అభ్యర్థులు కోరుతున్నారు. తమ ఎంపికలో ఎలాంటి రాజకీయ, వ్యక్తిగత లేదా ఇతర ప్రభావాలకు తావులేకుండా పూర్తిగా నిబంధనల ప్రకారమే ప్రక్రియ జరగాలని వారు కోరుతున్నారు.

### గ్రామీణ ప్రాంత అభ్యర్థులకు ప్రయాణ భారం..

పలిమెల మండలం భౌగోళికంగా విస్తరించి ఉండటంతో మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఇంటర్వ్యూ కేంద్రాలకు చేరుకోవడం కొంతమంది అభ్యర్థులకు ఇబ్బందిగా మారుతోందని చెబుతున్నారు. ముఖ్యంగా మహిళా అభ్యర్థులు దూర ప్రాంతాల నుంచి రావాల్సి ఉండటంతో ప్రయాణ ఖర్చులు, సమయం, కుటుంబ బాధ్యతలు వంటి అంశాలు తమపై ప్రభావం చూపుతున్నాయని పేర్కొంటున్నారు. ఒక పోస్టు కోసం పోటీ పడుతున్న అభ్యర్థులకు దరఖాస్తు నుంచి ఇంటర్వ్యూ వరకు ప్రతి దశలో స్పష్టమైన సమాచారం, సౌకర్యవంతమైన విధానం ఉండాలని వారు కోరుతున్నారు.

### పారదర్శకతపై స్పష్టత ఇవ్వాలి

అంగన్వాడీ పోస్టుల ఎంపిక ప్రక్రియపై అభ్యర్థుల్లో నెలకొన్న సందేహాలను అధికారులు నివృత్తి చేయాలని పలిమెల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అభ్యర్థులు కోరుతున్నారు. ఇంటర్వ్యూకు ఎన్ని మార్కులు, మెరిట్‌కు ఎన్ని మార్కులు, ఇతర అర్హతలకు ఎంత వెయిటేజీ, తుది ఎంపికలో ఏ అంశానికి ఎంత ప్రాధాన్యం ఉంటుందనే వివరాలను బహిరంగంగా వెల్లడించాలని అంటున్నారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా నిబంధనల ప్రకారం, పారదర్శకంగా నిర్వహించి అర్హత ఉన్న ప్రతి అభ్యర్థికి సమాన అవకాశం కల్పించాలని వారు కోరుతున్నారు. "మెరిట్ ఉన్నప్పుడు ఇంటర్వ్యూ అవసరం ఏమిటి..? ఇంటర్వ్యూ తప్పనిసరి అయితే దాని ప్రమాణాలు ఏమిటి..?" అనే ప్రశ్నలకు అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని పలిమెల మండల అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు.



# గణనాథుని దర్శించుకున్న గోల్డ్ మ్యాన్ కొండ విజయ్ కుమార్...

**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి :** యూసఫ్‌గూడ డివిజన్ పరిధిలోని జై గణేష్ యూత్ అసోసియేషన్ మరియు లవకుమార్ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాన్ని హోప్ ఫౌండేషన్ చైర్మన్, గోల్డ్ మ్యాన్ కొండ విజయ్ కుమార్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. గణేష్ ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో పాటు సేవా భావాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు, డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం లవకుమార్, అజ్జు, శేఖర్, రాజేష్, శివ, భాస్కర్, వెంకట్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఐఐటీ హైదరాబాద్ సందర్శన

**130 మంది విద్యార్థులకు క్యాంపస్, ప్రయోగశాలల సందర్శన**

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 20:** సంగారెడ్డి జిల్లాకు చెందిన 130 మందికి పైగా ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు సమగ్ర శిక్షా శాఖ ఆధ్వర్యంలో ఐఐటీ హైదరాబాద్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ విభాగాలు, ప్రయోగశాలలను సందర్శించి, ఫ్యాకల్టీ సభ్యులతో ముచ్చటించారు. ఉన్నత లక్ష్యాలు సాధించాలని డైరెక్టర్ ప్రొ. బి.ఎస్. మూర్తి పిలుపు ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొ. బి.ఎస్. మూర్తి విద్యార్థులతో ముచ్చటించి, ఉన్నతంగా కలలు కని ప్రతిష్టాత్మక లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. ఐఐటీ హైదరాబాద్‌లో జరుగుతున్న పరిశోధనలు, ఆవిష్కరణలు, విద్యార్థులు మరియు ఫ్యాకల్టీ పట్టుదల నుంచి స్ఫూర్తి పొందాలని కోరారు. ఈ సందర్శన ఐఐటీ హైదరాబాద్ నిర్వహిస్తున్న విజిట్ ఐఐటీహెచ్ కార్యక్రమంలో భాగంగా జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, ప్రజలు క్యాంపస్‌ను సందర్శించే అవకాశం కల్పిస్తున్నారు. ప్రతి శనివారం విద్యార్థి వాలంటీర్లు, క్యాంపస్ గైడ్ అంబాసిడర్ల ఆధ్వర్యంలో సందర్శనలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు ఈ కార్యక్రమం ద్వారా 10,000 మందికి పైగా విద్యార్థులు ఐఐటీ హైదరాబాద్‌ను సందర్శించారు.



# గుండాలలో రక్తదాన శిబిరం

**40 యూనిట్ల రక్తదానం**

**మోదీ 25 ఏళ్ల ప్రజాసేవ సందర్భంగా గుండాలలో సేవా సంపర్క్ కార్యక్రమం**

**ఉత్సాహంగా పాల్గొన్న యువత.. 40 యూనిట్ల రక్తదానం**



**క్రైమ్ మిర్రర్,గుండాల:-** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా సేవా ప్రస్థానంలో 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చేపట్టిన సేవా సంపర్క్ కార్యక్రమంలో భాగంగా గుండాల మండల కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు అశోక్‌గౌడ్ శిబిరాన్ని ప్రారంభించారు. యువత, స్వచ్ఛంద కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సుమారు 40 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా అశోక్‌గౌడ్ మాట్లాడుతూ.. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చన్నారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. మోదీ 25 ఏళ్ల ప్రజాసేవలో దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో కార్యకర్తలు భాగస్వాములు కావాలని కోరారు.

**"సేవే స్ఫూర్తిగా"..**

రక్తదానం చేసిన యువత, స్వచ్ఛంద కార్యకర్తలను నాయకులు అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్‌రెడ్డి, కడియం రామచంద్రయ్య, జిల్లా సేవా సంపర్క్ ప్రముఖ్ రుద్రూర్, జిల్లా కోశాధికారి గుజ్జ సోమనరసయ్య, మండల అధ్యక్షుడు పింగళి విజయభాస్కర్‌రెడ్డి, యువమోర్చా అధ్యక్షుడు, శిబిర నిర్వాహకుడు రొయ్యల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. మండల నాయకులు వెంపటి సురేష్, ఆవుల సాయితేజ, పరమేశ్వరి, సంగీత, పంజాల బాలరాజ్, మచ్చ వివేక్‌రెడ్డి, బొడ్డుపల్లి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# కొండమ్మ కుటుంబానికి ఎంఆర్‌పీఎస్ అండ

**- సూరారం గ్రామంలో పరామర్శించిన ఎంఆర్‌పీఎస్ నాయకులు**

**- ఆర్థిక, నిత్యావసర సాయం అందజేసిన ఎంఆర్‌పీఎస్ నాయకులు**



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన ఎంఎంఎస్ మాదిగ మహిళా సమాఖ్య మొదటి తరం నాయకురాలు జిల్లెల్ల కొండమ్మ అకాల మరణం పట్ల ఎంఆర్‌పీఎస్ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కొండమ్మ మృతి చెంది ఏడో రోజు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు పాల్గొని ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ మాట్లాడుతూ.. జిల్లెల్ల కొండమ్మ మృతి ఎంఆర్‌పీఎస్‌కు, మాదిగ సమాజానికి తీరని లోటని అన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి మనసారా ప్రార్థించారు. కొండమ్మ కుటుంబానికి ఎంఆర్‌పీఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబానికి తమ వంతు సహాయంగా రూ.2,000 ఆర్థిక సహాయంతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ జిల్లా నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ, ఎంఆర్‌పీఎస్ సీనియర్ నాయకులు బట్టు విజయ్‌కుమార్ మాదిగ, మేకల రమేష్ మాదిగ, జిల్లా నాయకులు దోర్నాల రాజేందర్ మాదిగ, సీనియర్ నాయకులు తుటిచర్ల దుర్గయ్య మాదిగ, జిల్లెల్ల నాగరాజు మాదిగ, శ్రీనివాస్, మహిళా నాయకులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ జగదీష్ మృతి పట్ల టీజేఏ సంతాపం

**-జగదీష్ మృతి వైద్య రంగానికి తీరని లోటు : జి. నాగస్వామి**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** ప్రముఖ న్యూరో సర్జన్ ఖమ్మంలోని మమత హాస్పిటల్‌లో వైద్య సేవలందిస్తున్న డాక్టర్ కాసకుర్తి జగదీష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ (టీజేఏ) ఖమ్మం జిల్లా కమిటీ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. సూర్యాపేట జిల్లా పిల్లలమర్రి సమీపంలోని ఖమ్మం--హైదరాబాద్ జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో డాక్టర్ జగదీష్ ప్రయాణిస్తున్న కారు డివైడర్‌ను ఢీకొనడంతో మంటలు చెలరేగి ఆయన మృతి చెందినాడు. డాక్టర్ జగదీష్ ఆకస్మిక మృతి వైద్య రంగానికి ఆయనను అభిమానించే రోగులకు సహచర వైద్యులకు కుటుంబ సభ్యులు బంధుమిత్రులకు తీరని లోటని టీజేఏ ఖమ్మం జిల్లా అధ్యక్షులు జి. నాగస్వామి పేర్కొన్నారు.ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ఎంతోమంది ప్రాణాలను కాపాడిన ఒక ప్రముఖ వైద్యుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. డాక్టర్ జగదీష్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ జగదీష్ కుటుంబ సభ్యులకు తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ ఖమ్మం జిల్లా కమిటీ తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో టీజేఏ జిల్లా గౌరవ అధ్యక్షులు కే మణికుమార్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ భుక్యా ఉపేందర్ ప్రధాన కార్యదర్శి మత్తి రామకృష్ణ టీజేఏ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సయ్యద్ ఖాసిం ఉపాధ్యక్షులు గద్దల సుబ్బారావు కోశాధికారి సతీష్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎండి రషీద్ కార్యదర్శి ఎం చిన్ని జిల్లా నాయకులు వాసం రాజేంద్రప్రసాద్ నల్లమోతు శ్రీనివాసరావు పవన్ కుమార్ గంజికుంట్ల వెంకన్న న్యూస్ 6 పాషా గంజి బ్రహ్మం తదితరులు ఉన్నారు.



## వినాయక పూజలు, అన్నదానంలో పాల్గొన్న శ్రీనివాస్ గౌడ్....

**క్రైమ్ మిర్రర్ మాదాపూర్ :**ఉమ్మడి మాదాపూర్ డివిజన్ పరిధిలోని గుట్టల బేగంపేట్,గోకుల్ ప్లాట్స్, శిల్పా పార్క్ కొండాపూర్, సాయి నగర్, హరిజన బస్తీ, అయ్యప్ప స్వామి టెంపుల్ ప్రాంతాల్లో నిర్వహించిన శ్రీ వినాయక స్వామి పూజా, అన్నదాన కార్యక్రమంలో ఉమ్మడి మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లక్ష్మణ్, అభి, సలీమ్, అఖిల్, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## గణనాథుని సేవలో మాద్రి పృథ్వీరాజ్

**వివిధ వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు**

**అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డింపు**

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 20:** పటాన్‌చెరు పట్టణంలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను బీఆర్ఎస్ నాయకుడు మాద్రి పృథ్వీరాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పటాన్‌చెరు ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని, ప్రతి ఒక్కరి జీవితంలోని విఘ్నాలు తొలగి విజయాలు చేకూరాలని ప్రార్థించారు. మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్ భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. భక్తులతో ఆత్మీయంగా మమేకమై ఉత్సవాలు, అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు.








# శిల్పారామంలో 'పూంపుహార్ మెగా హ్యాండీక్రాఫ్ట్స్ ఎక్స్‌పో'....

**క్రైమ్ మిర్రర్ మాదాపూర్:** తమిళనాడు హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శిల్పారామంలో పూంపుహార్ పేరుతో "మెగా హ్యాండీక్రాఫ్ట్స్ ఎక్స్‌పో" నిర్వహిస్తున్నారు. ఈ ప్రదర్శనలో కాంస్య విగ్రహాలు, ఇత్తడి సంప్రదాయ దీపాలు, తంజావూరు చిత్రాలు, తంజావూరు ఆర్ట్ ప్లేట్లు, పేపియర్-మాచే బొమ్మలు, చెక్క శిల్పాలు, రాతి శిల్పాలు, ఇత్తడి కళాఖండాలు, మట్టి మరియు టెర్రకోట ఉత్పత్తులు, చెరకు/కేన్ ఫర్నిచర్, అరటి నార ఉత్పత్తులు, జనపనార ఉత్పత్తులు, తాటి ఆకుల ఉత్పత్తులు, ఫ్యాషన్ ఆభరణాలు, ధూప ద్రవ్యాలు, సుగంధ ద్రవ్యాలు, చేతితో తయారు చేసిన వస్త్రాలు, చేనేత ఉత్పత్తులు తదితర అనేక సాంప్రదాయ హస్తకళా ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి.ఆదివారం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శ్రీమతి రోహిణి కందాల శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. గణపతి స్తుతి, కోలుగోపరి, గజవదన, పుష్పాంజలి, రాజశ్రీ శబ్దం, జతిస్వరం మొదలైన అంశాలను కళాకారులు జశ్విక, సుప్రదా, దివిజ, నిర్విష, కావ్య, కృతి, అమేయవర్షి తదితరులు ప్రదర్శించి మెప్పించారు.

# సైబరాబాద్ లో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్

### 80 మందిపై కేసులు..

**క్రైమ్ మిర్రర్ సైబరాబాద్:** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టినట్లు ట్రాఫిక్ ఏడీసీపీ అడ్మిన్ జి. నరేందర్ తెలిపారు.ఈ డ్రైవ్‌లో 80 మందిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశారు. వారిలో 62 ద్విచక్ర వాహనదారులు, 02 ఆటోలు, 16 కార్లు ఉన్నాయి.బ్యాక్ ఆధారంగా చూస్తే 63 మంది 36 ఎమ్జి/100 ఎమ్ఎల్ నుంచి 200 ఎమ్జి/100 ఎమ్ఎల్ మధ్య, 09 మంది 201 ఎమ్జి నుంచి 300 ఎమ్జి మధ్య, 08 మంది 301 ఎమ్జి నుంచి 550 ఎమ్జి మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ కోర్టుకు హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు. మద్యం సేవించి ప్రమాదానికి కారణమైతే బీ ఎన్ ఎస్ 2023 సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని, గరిష్ఠంగా 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. గత వారం (14.09.2026 నుంచి 19.09.2026) లో కోర్టులు 142 డ్రంక్ డ్రైవ్ కేసులను పరిష్కరించాయని, 12 మందికి జరిమానా, జైలు శిక్ష, 130 మందికి జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు.



# తొలి పూజల దేవుడు వినాయకుడు..

### మెదక్ సంగారెడ్డి ఆదిలాబాద్ భాజపా ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**శంకర్పల్లి మున్సిపల్. సెప్టెంబర్ 20:** వినాయక నవరాత్రుల మండపాల నిర్వాహకులు మండపాల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో పూజలు చేయాలని మెదక్ సంగారెడ్డి ఆదిలాబాద్ భాజపా ఎమ్మెల్సీ అంజిరెడ్డి పిలుపునిచ్చారు శనివారం రాత్రి శంకర్ పల్లి మున్సిపల్ క్రిస్టల్ వెంచర్ లో ప్రతిష్ఠించిన శ్రీ గణేష్ యూత్ వినాయక మండపాన్ని ఆయన సందర్శించి పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్రపతి బాలగంగాధర్ తిలక్ పుణ్యమా అంటూ ఈ రోజు మనం గణేష్ నవరాత్రులను చేసుకుంటున్నామని చరిత్రను గుర్తు చేశారు నవరాత్రులు ఎంత పవిత్రంగా పూజలు చేస్తాము అంతకంటే భక్తి శ్రద్ధలు పవిత్రంగా గణేష్ నిమజ్జనం చేయాలని ఎలాంటి చెడు ప్రశ్నలకు దగ్గర కాకుండా ఊరేగింపులు నిర్వహించుకోవాలని నీతో పలికారు మన హిందూ పండుగలు అన్ని సనాతన ధర్మాన్ని క్రమశిక్షణను భక్తిని ప్రపంచానికి చాటుతాయని నేటి యువతీ యువకులు ప్రత్యేకంగా గుర్తు చేసుకోవాలన్నారు ఈ సందర్భంగా జరిగిన అన్నప్రసాద వితరణలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి పాల్గొని ప్రసాదం స్వీకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాజపా సంగారెడ్డి సీనియర్ నాయకులు దేశ్ముఖ పాండే భాజపా సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి భాజపా ఎండోమెంట్ సెల్ ధార్మిక రంగారెడ్డి జిల్లా రూరల్ జాయింట్ కన్వీనర్ శంకర్పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్ నరేష్ కుమార్ భాజపా స్టేట్ కార్యవర్గ సభ్యులు ప్రతాప్ రెడ్డి ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం మనోర్ సింగ్ మండపాల నిర్వాహకులు గణేష్ నిర్వాహకుల పేర్లు... రజినీకాంత్ సాయి ఆదిత్య సింగ్ స్వాతి రెడ్డి శ్రీకాంత్ నిఖిల్ రెడ్డి అభినవ్ అభిషేక్ రెడ్డి సాయి తేజ సింగ్ సన్నీ హర్షిత్ సాయి సోను సంధ్య అనసూయ భక్తులు కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# గణనాథుడి ఉత్సవాల్లో ప్రవళిక నరేందర్

### జై భవాని యూత్ అసోసియేషన్‌కు రూ.40 వేల విరాళం



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 20:** ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని జై భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 8వ వార్డు సభ్యురాలు కుమ్మరి ప్రవళిక నరేందర్ పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ప్రవళిక నరేందర్‌ను ఘనంగా సన్మానించారు. యూత్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఉత్సవాలు, సామాజిక కార్యక్రమాల నిర్వహణకు తనవంతు సహకారంగా రూ.40 వేల విరాళాన్ని అందజేశారు. యువత ఐకమత్యంతో ముందుకు సాగుతూ సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆమె సూచించారు. యువత చేపట్టే సేవా కార్యక్రమాలకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ప్రవళిక నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగలి శివకుమార్, దుర్గ ప్రసాద్, చండి తేజ, సాయి, ప్రశాంత్, అనిల్, వంశీతో పాటు జై భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# రక్తదానం చేయండి ప్రాణదాతలు అవ్వండి

### పద్మావతి ప్లాజాలో ఉచిత రక్తదాన శిబిరం

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 20 (క్రైమ్ మిర్రర్):** రక్తదానం ప్రాణదానంతో సమానమనే సందేశంతో కూకట్‌పల్లి కేపీహెచ్‌బీలోని పద్మావతి ప్లాజాలో వినాయక నవరాత్రుల సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన పద్మావతి ప్లాజా నిర్వాహకులను తలసీమియా ఢ సికిల్ సెల్ సొసైటీ, హైదరాబాద్ ప్రతినిధులు అభినందిస్తూ స్మారక పురస్కారాన్ని అందజేశారు. రక్తదానం ద్వారా ఒకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉంటుందని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. సేఫ్ బ్లడ్ ఫర్ ఆల్ అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా రక్తదానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శివకృష్ణ--న్యూ వెంకటేశ్వర మొబైల్స్, రాఘవ--రవిచంద్ర మొబైల్స్, భాస్కర్--భాస్కర్ మొబైల్స్, వెంకట్‌రెడ్డి--ఏ.జె. మొబైల్స్, ప్రసాద్--ప్రసాద్ మొబైల్ ఫిక్సర్, జొన్నాడ సతీష్, రాజేష్ బాంబే డైయింగ్ ,తదితరులు పాల్గొన్నారు.



# సిఐఎస్ఎఫ్ కాలనీలో తొలిసారి లడ్డూ వేలం పాట

**లడ్డూను దక్కించుకున్న తులసి శ్రీనివాస్--లక్ష్మి దంపతులు**

**మందమర్రి టౌన్ సెప్టెంబర్ 20 క్రైమ్ మిర్రర్:** మందమర్రి పట్టణంలోని సింగరేణి సిఐఎస్ఎఫ్ కాలనీలో శ్రీ వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదానం అనంతరం కాలనీలో తొలిసారిగా శ్రీ లక్ష్మీ గణపతి లడ్డూ వేలం పాట నిర్వహించారు.కమిటీ ఆధ్వర్యంలో రూ.1,116 ప్రారంభ ధరతో చేపట్టిన వేలం పాటలో పలువురు భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చివరకు తులసి శ్రీనివాస్--లక్ష్మి దంపతులు రూ.11,116కు వేలం పాడి శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారి లడ్డూను సొంతం చేసుకున్నారు. కాలనీలో తొలిసారిగా లడ్డూ వేలం నిర్వహించడంతో భక్తులు, కాలనీ వాసుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది.వినాయకుడి అనుగ్రహంతో స్వామివారి ప్రసాదం తమకు దక్కడం ఎంతో సంతోషంగా ఉందని తులసి శ్రీనివాస్ దంపతులు తెలిపారు. తొలిసారి నిర్వహించిన లడ్డూ వేలంలో పాల్గొని గణపతి స్వామివారి ప్రసాదాన్ని దక్కించుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా తులసి శ్రీనివాస్ తల్లి భాగ్యలక్ష్మి, భార్య తులసి లక్ష్మి, కుమార్తె తులసి హీరేన్ శ్రీ, కుమారుడు తులసి నిత్విన్ పాల్గొని గణపతి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# రుద్రారం శ్రీ గణేష్ దేవస్థానంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

**విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం..**

**భక్తులకు స్వయంగా వడ్డించిన కాట దంపతులు**

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 20:** ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రుద్రారం గ్రామంలో గల శ్రీ గణేష్ దేవస్థానం, గణేష్ గడ్డ లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, ఆయన సతీమణి, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య దంపతులను ఆశీర్వదించి, తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. నందిగామ సర్పంచ్ విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ దంపతులు భక్తులకు స్వయంగా అన్నదానం వడ్డించారు.



# డిజెఎఫ్ మహాసభలకు మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణకు ఆహ్వానం

**7న సంగారెడ్డిలో 11వ రాష్ట్ర మహాసభలు**

**డిజెఎఫ్ కృషిని అభినందించిన మాజీ ఎమ్మెల్యే**



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 20:** అక్టోబర్ 7న సంగారెడ్డిలో నిర్వహించనున్న దళిత జర్నలిస్టుల ఫోరం (డిజెఎఫ్) 11వ రాష్ట్ర మహాసభలకు హాజరు కావాలని మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణను డిజెఎఫ్ నాయకులు ఆదివారం ఆహ్వానించారు. పటాన్‌చెరులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మహాసభల కరపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ మాట్లాడుతూ.. దళిత జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం డిజెఎఫ్ నాయకులు చేస్తున్న కృషిని అభినందించారు. అక్టోబర్ 7న సంగారెడ్డిలో నిర్వహించనున్న డిజెఎఫ్ రాష్ట్ర మహాసభలకు హాజరవుతానని తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న దళిత జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడం అభినందనీయమన్నారు. దళితుల జీవితాల్లో విద్య కీలకమైన మార్పును తీసుకువస్తుందని పేర్కొన్న ఆయన, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా కృషి చేయాలని డిజెఎఫ్ నాయకులకు సూచించారు. విద్య ద్వారా సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తలారి యాదగిరి, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాపాక విజయ్ రాజు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రామని అశోక్, జిల్లా కార్యదర్శి ముక్కగల్ల యాదన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ఫినిటీ ఇండియా మాల్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొట్టమొదటిగా వినాయక సంబరాలు

**-ఇన్ఫినిటీ మాల్టా అసోసియేషన్ ప్రెసిడెంట్ మీనాదేవి ముత్తు కుమార్ ఆధ్వర్యంలో**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** వినాయక చవితి సంబరాలు మాల్టాలో ఘనంగా నిర్వహించారు.ఈ సంబరాలలో తెలుగువారు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.మాల్టా అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి సంబరాలు నిర్వహించడం మొదటి సంవత్సర అయినప్పటికీ తెలుగు వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.బాలరాజు మాల్టాలో వినాయక చవితి లడ్డును 40 వేలకు పాడడం జరిగింది. మొట్టమొదటి ప్రక్రియలో భాగమైన ఇన్ఫినిటీ ఇండియా మాల్ట్ అసోసియేషన్ తెలుగు ప్రజలకు నిజంగా గర్వించదగ్గ విషయంగా తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఈట్సా రెస్టారెంట్ బాలరాజు లడ్డును పాడడం ఇండియా మాల్టా అసోసియేషన్ మొట్టమొదటి వినాయక చవితి సంబరాలలో ఒక ఘట్టముగా చెప్పుకోవచ్చును. తెలుగు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ఘనంగా విజన్ ఆంధ్ర జర్నలిస్ట్ గండేటి రాజేష్ గౌడ్ జన్మదిన వేడుకలు



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక సీనియర్ పాత్రికేయులు, శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో పాత్రికేయ రంగంలో తనదైన ముద్ర వేసిన గండేటి రాజేష్ గౌడ్ కు మండల పత్రిక పాత్రికేయులు జన్మదిన వేడుకలను ఘనంగా జరిపి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ పరిధిలో ఆయన నివాసంలో స్థానిక వివిధ పత్రికలకు చెందిన జర్నలిస్టులు కలిసి రాజేష్ గౌడ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పుష్పగుచ్ఛం, జ్ఞాపికను అందజేసి కేక్ కట్ చేయించారు. అనంతరం పాత్రికేయులు మాట్లాడుతూ... గండేటి రాజేష్ గౌడ్ పాత్రికేయ రంగంలో నిజాయితీకి, నిబద్ధతకు మారుపేరు. విజన్ ఆంధ్ర దినపత్రిక ద్వారా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో, బాధితుల పక్షాన నిలబడడంలో ఆయన పాత్ర ఎంతో కీలకం. సీనియర్ గా మా అందరికీ మార్గదర్శకుడిగా ఉంటూ, చిన్నా పెద్దా తేడా లేకుండా అందరినీ ఆప్యాయంగా పలకరించే మంచి మనసున్న వ్యక్తి" అని కొనియాడారు. పాత్రికేయ వృత్తిలోనే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ఆయన ముందుంటారని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈనాడు, ప్రభ, స్వచ్ఛ తెలంగాణ, జ్యోతి, ప్రజా గొంతుక, తెలంగాణ గళం, ఆదాబ్ హైదరాబాద్, నేటి సాక్షి, క్రైమ్ మిర్రర్, జ్ఞాన తెలంగాణ, అక్షరశకం, స్వచ్ఛ తెలంగాణ, ప్రజా క్షేత్రం, ఆంధ్రజ్యోతి, సాక్షి, దిశ టైమ్స్, ప్రజాపాలన, వాస్తవ తెలంగాణ, రాజముద్ర, విజయ కెరటం, ప్రగతి ఎక్స్ ప్రెస్ తదితర పత్రికల విలేఖరులు పాల్గొన్నారు.

# సీనియర్ నాయకులు జైలు అన్న జన్మదిన వేడుకలు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** సీనియర్ నాయకులు జైలు అన్న జన్మదిన సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవలో మరింతగా ముందుకు సాగుతూ, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు.



# మట్టి గణపతినే పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**ఆధ్యాత్మికతతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి**

**లెనిన్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజారెడ్డి, మాజీ అధ్యక్షుడు తారా సింగ్**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 20 (క్రైమ్ మిర్రర్) :** ఆధ్యాత్మికతతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని, లెనిన్ నగర్ గల్లీ రోడ్ నెంబర్ 4 ఏ బ్లాక్ పవనపుత్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గత మూడు సంవత్సరాలుగా కాలనీలోని కుటుంబాలు కలిసికట్టుగా వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి, ప్రతి ఏడాది సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలను నిర్వహించడం విశేషంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా పవనపుత్ర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ, కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి, లెనిన్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజారెడ్డి, జనరల్ సెక్రెటరీ సాయిలు, మాజీ అధ్యక్షుడు తారా సింగ్, మాజీ వార్డ్ మెంబర్ శ్రీనివాస్, ఆదినారాయణ ముఖ్య అతిథులుగా హాజరై భారీ గణపతి మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పవనపుత్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో వారిని ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "మట్టి గణపతినే పూజిద్దాం.. రంగుల విగ్రహాలను వద్దనుకుందాం" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణానికి మేలు చేయడంతో పాటు నీటి కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### ప్రకృతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత

వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా నీటి వనరులు కలుషితం కాకుండా చూడటం ఎంతో ముఖ్యమని వారు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యం, నీటిలోని జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు సహజసిద్ధమైన మట్టి విగ్రహాలనే ప్రోత్సహించాలని అన్నారు."మన సంప్రదాయం.. మన బాధ్యత" అనే ఆలోచనతో పండుగలను నిర్వహిస్తే భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా పెద్దపీట వేసినట్లవుతుందని తెలిపారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతి, పరిశుభ్రమైన నీటి వనరులను అందించాలంటే ప్రతి ఒక్కరూ పర్యావరణహిత పద్ధతులను పాటించాలని కోరారు. వినాయకుడిని ప్రతిష్ఠించి వేడుకలు నిర్వహిస్తుండటం కాలనీవాసుల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తోంది. కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా కాలనీవాసులు ఒక కుటుంబంలా కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కమిటీ రూపొందించిన భక్తి షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజూ నిత్య పూజలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పిస్తున్నారు. చిన్నారులు, మహిళలు, యువత, పెద్దలు ఉత్సాహంగా కార్యక్రమాల్లో పాల్గొంటూ గణనాథుడి ఆశీస్సులు పొందుతున్నారు. పండుగ సందర్భంగా కాలనీలో భక్తి వాతావరణం నెలకొనగా, ప్రతిరోజూ నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్న కమిటీ ప్రయత్నాలను కాలనీవాసులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సొంటి రెడ్డి దామోదర్ రెడ్డి, ఆవుల యాకూబ్ రెడ్డి, వినుకొండ శరత్, ముత్తోజు రాజు, కోడె బోయిన దుర్గాప్రసాద్, కొండయ్య, మహమ్మద్ బలిక్, సొంటి రెడ్డి నరేందర్ రెడ్డి, సొంటి రెడ్డి నవీన్, సొంటి రెడ్డి హరీష్, సతీష్ గుప్తా, కుల్ల రాజు, నంది మాల రాజేష్ కుమార్, సాయిని లింగం, గోల్డ్ షాప్ జగన్, శంకర్ రెడ్డి, గురు చరణ్, కటు కోజు జ్ఞానేశ్వర్, వాసం శ్రావణ్ కుమార్, నరసింహ, ముత్తోజు ఆదిత్య, శివ కృష్ణ తదితరులు పాల్గొని విఘ్నేశ్వరుడి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలి

**సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలి**

**పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 20 (క్రైమ్ మిర్రర్) :** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కైతలపూర్, గాయత్రినగర్, బేగంపేట్ లలో పలు ప్రాంతాలలో శంకర్ నాయక్, కైలా, ఇమ్ము బాండ్, సుంకన్న, రాధా బేగంపేట్, రాకేష్ బేగంపేట్, నితీష్ గౌడ్, కమిటీ సభ్యుల ఆహ్వానల మేరకు ఏర్పాటు చేసిన మండపాలను మాజీ కేంద్రమంత్రివర్యులు సర్వే సత్యనారాయణ, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం స్థానిక నాయకులతో కలిసి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం కాలనీల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు భక్తి భావాన్ని పెంపొందిస్తాయన్నారు. గణేష్ నవరాత్రి మహోత్సవాలు అంగ రంగ వైభవంగా జరుగుతున్నాయని, వినాయక మండపాల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటున్నదని, పూజలు, అన్నదాన కార్యక్రమాలతో మండపాలు కళకళలాడుతున్నాయని అన్నారు. ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం మరియు అభివృద్ధి దిశగా మరింత విజయవంతంగా ముందుకు సాగాలని మహాగణపతిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, టోచర్, నర్సింగరావు, జైపాల్, విట్టల్ రెడ్డి, మొయినుద్దీన్, కనకయ్య ముదిరాజ్, చంద్రకళ, శ్రీనివాసరెడ్డి, ఆదిరెడ్డి, సుధీర్, గణేష్ మండపాల నిర్వాహకులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రామకృష్ణాపూర్ ఎస్టీ కాలనీలో మహిళలకు చీరలు పంపిణీ



**మందమర్రి టౌన్ సెప్టెంబర్ 20 క్రైమ్ మిర్రర్:** గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రామకృష్ణాపూర్ ఎస్టీ కాలనీలోని ఆదివారం శ్రీ సిద్ధి వినాయక మిత్రమండలి ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండి రమా శంకర్ దంపతులు మహిళలకు 40 చీరలను పంపిణీ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవినాయక నిమజ్జనం రోజున మహిళలు అందరూ ఒకే రకమైన చీరలు ధరించి, కోలాటాలు, నృత్యాలతో గణనాథుడి ఊరేగింపులో పాల్గొనాలని అన్నారు. నిమజ్జనం వేడుకల్లో మహిళలంతా ఐక్యతను చాటుతూ ఉత్సాహంగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చీరలను అందుకున్న మహిళలు బండి రమా శంకర్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపి అనంతరం కమిటీ ఆధ్వర్యంలో వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బండారి సూరిబాబు, మేడిపల్లి సంపత్, అబ్బాస్, కొంగల తిరుపతిరెడ్డి, బాపురావు, కనకం రవి, రాజనర్స్, ఎర్ర రజిత పురుషోత్తం ,ఆలయ కమిటీ సభ్యులు, భీమనాథం వాణి, వెంకటేష్,మేష్ణవని మంథయ్య, కుదిర అంజయ్య మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# గణేష్ ని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** నూతనకల్ మండల కేంద్రంలో స్ఫూర్తి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహానికి మాజీ ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ కళావతి సంజీవరెడ్డి మాట్లాడుతూ గణేష్ ని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి,స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్,కాప రవి కుమార్,ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, మండల నాయకులు ఇమ్మారెడ్డి మల్లారెడ్డి, నర్సిరెడ్డి,ఏనిగ కర్ణాకర్ రెడ్డి,యూత్ క్లబ్ అధ్యక్షులు మారగాని ముత్తయ్య, ఉప్పుల హేమంత్,ఉప్పుల శ్రీనివాస్,చిప్పలపెల్లి కళ్యాణ్ ,బూడిద శ్రీను, శ్రీకాంత్, రమేష్,నాయకులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



